## ఒత్తిడిని జయిద్దాం..

- ఆరోగ్యకరమైన జీవితం గడుపుదాం
- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

2లో..





# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 05 | సంచిక : 001
పేజీలు : 08 | వెల: రూ.5/-

సోమవారం
డిసెంబర్ 01, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net





# మీ గొంతుక మీ పత్రిక

## ఐదో వసంతంలోకి వరంగల్ వాయిస్



### ప్రజలకు, ప్రభుత్వానికి వారధి | ప్రజా గొంతుకైన 'గడ్డం' సేన

## పోరాటాల ఖిల్లా ఓరుగల్లులో నిత్యం ప్రజల పక్షం

### అండగా నిలిచిన వారికి పేరు పేరున అభినందనలు

చారిత్రక నేల, పోరాటాల ఖిల్లాగా పేరుగాంచిన ఓరుగల్లు గడ్డపై ప్రజా సమస్యలను నిరంతరం ప్రతిబింబిస్తూ, అక్షరాలను ఆయుధంగా మలుస్తూ ప్రజా వాణిగా దూసుకుపోతున్న పత్రిక 'వరంగల్ వాయిస్'. ప్రజల గొంతుకగా నాలుగు వసంతాలు పూర్తి చేసుకొని ఐదో వసంతంలోకి అడుగిడడం గర్వకారణం. నిజాయితీతో కూడిన ఈ సుదీర్ఘ జర్నీలో.. మాకు అండగా నిలిచిన పాఠకులు, శ్రేయోభిలాషులు, ప్రకటనకర్తలు, అక్షర సైనికులకు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనలు. సోషల్ మీడియా విస్తృతంగా వ్యాప్తి చెందిన ప్రస్తుత తరుణంలో విశ్వసనీయ సమాచారం ప్రశ్నార్థకంగా మారింది. ఇలాంటి క్లిష్టమైన తరుణంలో నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందించడం, ప్రజా కోణంలో వార్తలను విశ్లేషించడం అనేది నిజంగా నిప్పుల మీద నడక లాంటిదే. నిజాయితే ఆయుధంగా అక్షరాలే వరంగల్ వాయిస్ గా ప్రజల పక్షాన నిలుస్తున్న మీ, మన పత్రికకు ఎప్పటిలాగే మీరు కొండంత అండగా నిలవాలని ఆకాక్షిస్తున్నాం.

**ప్రజాపక్షమే మా ధర్మం..**

సామాన్య ప్రజల కష్టాలను, అవసరాలను, ఆకాంక్షలను నేరుగా ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మేము ముందుంటాం. రాజకీయ కుతంత్రాలను, ఆధిపత్య పోకడలను ఏ మాత్రం దాపరికం లేకుండా, తనదైన శైలిలో అక్షరాలు అనే అస్త్రాలతో చీల్చి చెండాడుతూ... ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడే ధైర్యం మాది. 'జర్నలిజం సమాజం కోసం, సమాజంలో మంచిని పెంపొందించడం కోసం' పనిచేయాలనే పత్రికా ధర్మాన్ని గుండెల్లో పెట్టుకుని మేము ముందుకు సాగుతున్నాం.

**ప్రజలకు-ప్రభుత్వానికి వారధి..**

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూ, వాటికి ప్రముఖంగా ప్రచురించడంలో వెనకడుగు వేయకుండా 'వరంగల్ వాయిస్' తన వంతు పాత్రను శక్తివంచన లేకుండా పోషిస్తోంది. వార్తల సేకరణ, సమయపాలన, విలేకరులు–డెస్క్‌తో సమన్వయం, ఆర్థిక నిర్వహణ వంటి సమస్యలు 'డెడ్‌లైన్' కత్తిలా వేలాడుతున్నా.. ఎంతో ఓపికతో నిత్యం పత్రికను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి సంపాదకవర్గం, డిజైనర్లు పడిన శ్రమ అనిర్వచనీయం. పాఠక లోకం ఆధరించేలా పత్రికను తీర్చిదిద్దేందుకు ప్రతి విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం.

**పాఠకుల ప్రేమే మా బలం..**

నిజాయితీతో కూడిన ఈ నిప్పుల నడక వంటి మా ప్రయాణంలో.. అనుక్షణం మా వెంట ఉండి, మమ్మలను ముందుకు నడిపించింది పాఠకుల ప్రేమ, ఆదరాభిమానాలే అని చెప్పుకొక తప్పదు. ప్రకటనకర్తలు, సాధారణ పాఠకులు, ప్రజలు అందరి అండదండలతోనే మేము ఈ మైలురాయిని చేరుకోగలిగాం. 'వరంగల్ వాయిస్' పత్రికకు ప్రజల నుంచి లభిస్తున్న ఈ విశేష ఆదరణ, ప్రోత్సాహం భవిష్యత్తులోనూ ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం. మేము ఎల్లప్పుడూ ప్రజల పక్షంగా ఉంటూ, నిత్యం పోరాటాలకు సిద్ధంగా ఉంటామని హామీ ఇస్తున్నాం. నిత్యనూతనంగా, అదే దీక్ష, నిష్ఠ, క్రమశిక్షణతో.. ఏ రోజు వార్తలు ఆ రోజే, అదే సాయంత్రం వేళ, ప్రజల ముంగిట నిలిపేందుకు పత్రికా ధర్మాన్ని శిరసావహించి ముందుకు నడుస్తున్నాం. నాలుగు వసంతాలు పూర్తి చేసుకొని సోమవారం ఐదో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా.. మా అక్షర సైనికులు, సిబ్బందితో పాటు, మమ్మల్ని నిరంతరం ఆదరిస్తున్న పాఠకులందరికీ శుభాకాంక్షలు!

## విజయపాల్ రెడ్డికి ఘన సన్మానం



బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పరకాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డిని హనుమకొండలోని వరంగల్ వాయిస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు. గత ఐదేళ్లుగా పరకాల పట్టణాభివృద్ధికి నిరంతరాయంగా కృషి చేసినందుకు గాను ఆయనను వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, సీనియర్ జర్నలిస్టులు వేముల సదానందం, బోజ శ్రీనివాస్ రెడ్డి, బొజ్జం చొక్కా రావు, బీఆర్ఎస్ పార్టీ పరకాల పట్టణ ఉపాధ్యక్షులు దుంపేటి నాగరాజు తదితరులు శాలువతో సత్కరించి జ్ఞాపికను అందించారు.

**–వరంగల్ వాయిస్, పరకాల**


8లో..





## అవగాహనతోనే హెచ్ఐవీ నియంత్రణ

### రెడ్ రిబ్బన్ క్లబ్ మాస్టర్ ట్రైనర్ కోడిమాల శ్రీనివాసరావు



# ఒత్తిడిని జయిద్దాం.. ఆరోగ్యకరమైన జీవితం గడుపుదాం

**□ కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కాలేజ్ గేట్ నుంచి ఐఎంఏ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఐఎంఏ హాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపాల్ జడ్జి నిర్మల గీతాంబ, సెకండ్ అడిషనల్ జడ్జి/ డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ సాయి కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఐఎంఏ హాల్లో నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారదా వేదిక నలంకరించిన పెద్దలందరితో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పూర్వకాలంలో కుటుంబ వ్యవస్థ సమష్టిగా ఉండడం వలన ఆ కుటుంబంలోని సభ్యులు ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా చూసుకునేవారని తెలిపారు. ఆధునిక కాలంలో మానసిక ఒత్తిడికి గురి అవుతున్న వ్యక్తులు మత్తు పానీయాలకు డ్రగ్స్ కు అలవాటు పడి క్షనికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని ఎయిడ్స్ కు గురి అవుతున్నారని తెలిపారు. అందుకుగాను కుటుంబంలోని పెద్దలు తప్పనిసరిగా వారి కుటుంబ సభ్యుల ప్రవర్తనను గమనించి వారిని సక్రమ మార్గంలో పెంచాలని, సమాజానికి హానికలుగకుండా బాధ్యత వహించాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి గురించి ప్రజలలో అవగాహన కల్పించి వ్యాధి లక్షణాలు ఉన్నవారికి తగిన పరీక్షలు చికిత్సలు అందించి వారిని సమాజంలో మంచి పౌరులుగా జీవించడానికి అందరూ సహకరించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా ఎయిడ్స్ నియంత్రణ కొరకు ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు ఎన్జీవో సంఘాల సభ్యులకు ప్రశంసా పత్రాలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరి చందర్ రెడ్డి, సీకేఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీదేవి, సీనియర్ వైద్యాధికారి డాక్టర్ సూర్య ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ ఉదయ్ రాజ్, డాక్టర్ వంశీకృష్ణ, ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజీజ్ అహ్మద్, పల్లె దావఖాన వైద్యాధికారులు, డిప్యూటీ డెమో, సిబ్బంది, వరంగల్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది, డీపీఎం సుధాకర్, డీఐఎస్ రామకృష్ణ, ఎన్జీవోస్ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, వర్డ్ ట్రక్కర్స్, వర్డ్ మైగ్రేట్స్, ఆర్ డీఎంఎం, మారి వరంగల్, మారి టు, కరుణమిత్ర పీపుల్స్ సొసైటీ, లింకు వర్కర్స్, వన్ స్టాప్ సెంటర్, ఎంజీఎం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గీతా జయంతి మహోత్సవం

**□ మహిళలతో సామూహిక విష్ణు సహస్ర నామ పారాయనం**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** గీతా జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం గోవిందరాజస్వామి దేవస్థానంలోని గోవిందాద్రి గోశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లా వికాస తరంగిణి అధ్యక్షులు బచ్చు రాధాకృష్ణ ఆధ్వర్యంలో భగవద్గీత, విష్ణు సహస్ర నామ పారాయణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణ స్వామి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ బాబు, కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్ విచ్చేసి పారాయణాన్ని ప్రారంభించారు. గోవిందాద్రి గోశాల, సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణ గ్రూప్ పర్యవేక్షకులు గరినపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది మహిళలు, పురుషులు పాల్గొని విష్ణు సహస్ర నామ పారాయణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున నిర్వహించిన విష్ణు సహస్ర నామ పారాయనంలో పాల్గొనడం మనందరి పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ సందర్భంగా వరయోగుల శ్రీనివాస స్వామి, వరయోగుల లక్ష్మణ స్వామిని కొనియాడారు. మంత్రి కొండా సురేఖ సహాయ సహకారాలతో గోశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మీసాల ప్రకాష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ పాలకమండలి సభ్యులు గూడా శారద, గుల్లపల్లి రామకృష్ణ, దౌడు నాగరాజు, ఠాగూర్ బజరంగ్ సింగ్ తోపాటు భక్తులు, వికాస తరంగిణి సభ్యులు, వికాస తరంగిణి కార్యకర్త చెన్నూరి నటరాజ్ పెద్ద ఎత్తున విచ్చేసి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు శ్రీ గోవిందరాజ స్వామి శేష వస్త్రములతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించారు.

# ఏసీబీ ముసుగులో వసూళ్లు

**□ ముఠాలోని ఐదుగురు సభ్యుల అరెస్ట్**



**వరంగల్ వాయిస్, క్రైం :** ఏసీబీ డీఎస్పీ నంటూ ప్రభుత్వ అధికారులను బెదిరించి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న ఘరానా నిందితుడితో పాటు అతనికి సహకరించిన మరో నలుగురిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేయగా, మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. ఈ ముఠా సభ్యుల నుంచి పోలీసులు ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఆంధ్రప్రదేశ్ లోని సత్యసాయి పుట్టపర్తి జిల్లా నల్లమాడ మండలం వేలమద్ది గ్రామానికి చెందిన ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ అలియాస్ మంగళ శ్రీను అలియాస్ వాసుతోపాటు కర్ణాటక రాష్ట్రం రాంనగర్ జిల్లా హరోహళ్లీ తాలుకకు చెందిన నవీన్ జేఆర్, బెంగుళూర్ లోని యశ్వంతపూర్ కు చెందిన మంగళ రవీందర్, బెంగుళూరు కు చెందిన మురళి, ఎన్. ప్రసన్నలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సూర్యప్రకాశ్, తాటిమర్రి వేణు, కొత్తకోట రమణ పరారీలో ఉన్నట్లు ప్రకటించారు. ఈ అరెస్టుకు సంబందించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ ఉన్నత పదవుల్లో పనిచేస్తున్నప్రభుత్వ అధికారులతో పాటు పదవీవిరమణకి దగ్గరలో ఉన్న వారిని లక్ష్యంగా చేసుకొని ఏసీబీ డీఎస్పీనంటూ బెదిరింపులకు పాల్పడేవాడని తెలిపారు. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా రోడ్డు రవాణా శాఖలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల జైపాల్ రెడ్డికి ఫోన్ చేసి సుమారు రూ.9.96 లక్షలు దోచేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకొని ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ తో పాటు అతనికి సహకరించిన మరో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకోని విచారిస్తున్నారు. ఘరానా మోసగాడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డీసీపీ డి.కవిత, వరంగల్ ఏసీపీ ఎన్.శుబం ప్రకాష్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఎ.మధుసూదన్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు ఎల్.పవన్ కుమార్, కె.శ్రీధర్, ఎల్.మంగిలాల్, మిల్స్ కాలనీ ఇన్ స్పెక్టర్ బి.రమేష్, ఎస్సైలు ఎస్.మహేష్, ఎం.సురేష్, టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పీఎస్. సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేశారు.



# నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో నియమించిన నోడల్ అధికారుల పనితీరుపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మూడు విడతలుగా కొనసాగుతున్న గ్రామపంచాయతీ మరియు వార్డ్ మెంబర్ల రెండవ సాధారణ ఎన్నికల ప్రక్రియ అంతయు డిసెంబర్ 17 వరకు కొనసాగుతుందని ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు నిరంతరం సంసిద్ధంగా ఉంటూ ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డీపీఓ కల్పన సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# రవికుమార్ సేవలు ఆదర్శం

**□ సామాజిక సేవలో ముందుండడం అభినందనీయం**

**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** జీఆర్కే ఫౌండేషన్ పేరుతో గంట రవికుమార్ అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని పలువరు వక్తలు కొనియాడారు. సోమవారం జీఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8, 9, 10 తరగతుల పేద, ఉత్తమ విద్యార్థులకు ఉచిత ట్యూషన్ తరగతులను శివనగర్లోని గోల్డెన్ ఓక్స్ స్కూల్లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ పొన్నా దశరథం, సీనియర్ జర్నలిస్టు బుదారపు శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది నాయిని అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ వైపు ప్రజా సేవ చేస్తూనే.. మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గంట రవికుమార్కే సాధ్యమని కొనియాడారు. ఇటీవల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్లోని 14 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 528 మంది నిరుపేద విద్యార్థుల టెన్త్ పరీక్ష ఫీజును చెల్లించడం ఆయన సేవా తత్పరతకు నిదర్శనమన్నారు. ప్రజా సేవ చేయడంలోనే తనకు ఎంతో ఆనందం ఉందని సత్యం కంప్యూటర్స్ సంస్థల అధినేత, జీఆర్కే ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివనగర్ ప్రముఖులు మాజీ కౌన్సిలర్ కోటమ్మ, గజ్జెల లింగమూర్తి, గిరిప్రసాద్, రాంమూర్తి, వైట్ల గణేష్, గంట రవికుమార్ ఫౌండేషన్ సభ్యులు మహమ్మద్ రఫీ, కందుకూరి విజయ్ కుమార్, సామల శ్రీనివాస్ వేణు, సునీల్, సతీష్, రంజిత్, కిషోర్, సురేష్, రాజ్ కుమార్, సందీప్, నాగరాజు, రాజు, శరత్ , శ్రవణ్, భాస్కర్ మరియు స్థానికలు, విద్యార్థి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
సోమవారం, డిసెంబర్ 01, 2025

# వడ్డేపల్లి సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

◆ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, వడ్డేపల్లి :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, వడ్డేపల్లి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఉంచుతానని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం 60వ డివిజన్, వడ్డేపల్లి ప్రాంతంలో ఎమ్మెల్యే నాయిని విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ముదిరాజ్ కాలనీ, ముస్లిం కాలనీ, ఎస్.బి.హెచ్ బ్యాంక్ కాలనీలలో సుమారు రూ. 1.65 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణాలు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పూర్తి అయిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే నాయిని ఆయా కాలనీల్లో స్థానిక ప్రజలతో, కాలనీ పెద్దలతో మమేకమవుతూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి నిధులు విడుదల చేస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడా ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి ఒక్కటే తమ ముఖ్యమైన అజెండాగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఇప్పటికే వడ్డేపల్లిలో 70–80 శాతం మేర పనులు పూర్తయ్యాయని, రానున్న రోజుల్లో మిగిలిన ప్రాంతాన్ని కూడా మరింతగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నాయిని గత పాలకులపై విమర్శలు గుప్పించారు. "పదేళ్లు అధికారంలో ఉండి కూడా వడ్డేపల్లిలో కనీస అభివృద్ధి పనులు చేయకపోవడం వారి అసమర్థతకు నిదర్శనం. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అనతికాలంలోనే, మాజీ ప్రతినిధులు పట్టించుకోని కాలనీలను సైతం అభివృద్ధి చేస్తాం. పదేళ్ల పాలకుల ఇంటి చుట్టూ కూడా ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి పనులు చేపడతాం." అభివృద్ధి పనులు మరింత వేగంగా జరగడానికి ప్రజల సహకారం, కొద్దిపాటి ఓర్పు అవసరమని, అందరికీ త్వరలోనే అభివృద్ధి ఫలాలు అందుతాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, మాజీ కార్పొరేటర్ నాగరాజు, డివిజన్ అధ్యక్షులు పున్నం, నాయకులు సమ్మయ్య, సుధాకర్, రవీందర్, మేరీ, విజయ్, నవీన్ తదితరులు, సంబంధిత అధికారులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# రామన్నపేటలో అర్ధరాత్రి దుప్పట్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** చలి తీవ్రత విపరీతంగా పెరిగిన నేపథ్యంలో, వరంగల్‌లోని డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ తన మానవతా దృక్పథాన్ని మరోసారి చాటుకుంది. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి 10:30 గంటల నుంచి తెల్లవారుజామున 2:00 గంటల మధ్య చలిలో వణుకుతున్న అనాథులకు, అభాగ్యులకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు ఈ రాత్రిపూట పంపిణీ కార్యక్రమాన్ని నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించారు. బట్టల బజార్, వరంగల్ చౌరస్తా, దుకాణాల సముదాయంలోని అరుగులపై, స్టేషన్ రోడ్డు, బస్టాండ్, రైల్వే స్టేషన్ ఆవరణలో నిరాశ్రయులుగా పడుకున్న 20 మందికి బ్లాంకెట్లను అందజేశారు. చలి నుంచి వారిని రక్షించాలనే సదుద్దేశంతో తమ వంతు సహాయంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "గత 15 సంవత్సరాల నుంచి ప్రతి చలికాలంలో ఇటువంటి కార్యక్రమాలు, ఇంకా ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్నాము. మాకు ఉన్న వసతులను బట్టి కొందరికైనా ఆసరా అందించాలనే సదుద్దేశంతోనే ఈ పంపిణీ చేపట్టాం." డాక్టర్ రాజేంద్రప్రసాద్ తమ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని, ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని ఆకాంక్షించారు. అదే సమయంలో, ప్రభుత్వం దృష్టికి పలు విజ్ఞప్తులు చేశారు. ప్రభుత్వం ఈ అనాథులు, అభాగ్యులను గుర్తించి, తగిన అనాథాశ్రమాలను, డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసి, వారికి తక్షణమే పునరావాసం కల్పించాలి. వివిధ కుటుంబాల నుంచి గెంటివేయబడుతున్న వృద్ధులను దృష్టిలో ఉంచుకుని, తగిన వసతులతో పునరావాస కేంద్రాలను నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కూడా కోరారు. ఈ పునరావాస కార్యక్రమాలను కేవలం పట్టణాలకే కాకుండా, మారుమూల గ్రామీణ పల్లెలలో కూడా విస్తరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ స్వచ్ఛంద కార్యక్రమాలను గుర్తించి, సహకరిస్తున్న కలెక్టర్లు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉన్నత అధికారులు, శ్రేయోభిలాషులు, ఇతర సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కార్యక్రమాలను పత్రికల ద్వారా, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తూ ప్రోత్సహిస్తున్న జర్నలిస్టులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ సభ్యులు ఒక సమిష్టి కుటుంబంగా సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా సహకరించిన స్థానిక ఇంతేజార్‌గంజ్ పోలీసు సిబ్బందికి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, సభ్యులు ఆడెపు రవివర్మ, నల్ల సత్యనారాయణ, రామ శ్రీనివాసులు, డోలు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గీతా జయంతి-శౌర్య దినోత్సవ వేడుకలు



**వరంగల్ వాయిస్, జనగామ :** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని గ్రెయిన్ మార్కెట్‌లో ఉన్న శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయంలో సోమవారం 'భగవద్గీతా జయంతి – శౌర్య దినోత్సవ' వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు కలిసి శ్రీ కృష్ణుడి విగ్రహానికి ఆరాధనలు జరిపారు. దేవాలయ అర్చకులు పిట్టల రాములు స్వామి ఆధ్వర్యంలో మహానీరాజనం, మహా మంత్రపుష్పం, పుష్పార్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులందరూ కలిసి భక్తిశ్రద్ధలతో భగవద్గీత పఠనం చేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, విశ్వహిందూ పరిషత్ నిర్వాహకులు డాక్టర్ మోహనకృష్ణ భార్గవ పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ భగవద్గీత సకల వేద సారమని ఉద్ఘాటించారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణార్థం సాక్షాత్ నారాయణుడే శ్రీకృష్ణ పరమాత్మగా అవతరించి మానవాళికి ధర్మాన్ని, గీతను బోధించి గీతాచార్యుడుగా నిలిచాడని అన్నారు. జీవి పుట్టుక నుండి మరణం వరకు ప్రతీ సందేహానికి సమాధానం అందించే అనంత జ్ఞాన భాండాగారమే గీత అని పేర్కొన్నారు. భగవద్గీత ప్రతీ గృహంలో తప్పక ఉండాలని, (ఇక్కడ అసంపూర్తిగా ఉన్న వాక్యం పూర్తి చేయబడింది:) అలంకార ప్రాయం కాకుండా, నిత్య పఠన గ్రంథంగా మారాలని ఆయన భక్తులకు పిలుపునిచ్చారు. అనంతరం, డాక్టర్ మోహనకృష్ణ భార్గవ... యువతను హిందూ ధర్మ పరిరక్షకులుగా నిలవాలని సంకల్పం, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ చిలువేరు హర్షవర్ధన్, కుందారపు బైరునాథ్, శివరామ్, సనత్, ఆలయకమిటీ సభ్యులు మాడిశెట్టి రవి, వెంకన్న, కందుకూరి కైలాసం, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**వరంగల్ వాయిస్, నడికూడ :** మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్లే ప్రజలు నేడు మంచి రోజులు చూశారని, అలాంటి సుపరిపాలన మరల రావాలంటే బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ అకినపెల్లి లింగయ్య, నాయకులు కోడెపాక బాబులు, చెన్న గణేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ధర్మారెడ్డి మాట్లాడుతూ అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా విస్మరిస్తోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సర్కార్ పాలనలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వకుండా, దోపిడీ, స్కాంలకే ప్రాధాన్యతనిస్తున్నదని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ మాయమాటలకు మరోసారి మోసపోవద్దని ఆయన గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులందరినీ భారీ మెజారిటీలతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా కేసీఆర్‌కు, అలాగే తెలంగాణ భవిష్యత్‌కు బలమైన మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊరి కోసం సేవ చేస్తా.. ఆశీర్వదించండి

**అలియాబాద్ సర్పంచ్ అభ్యర్థి సనత్‌కుమార్ పటేల్**



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని అలియాబాద్ గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో, బీఆర్ఎస్ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా శాతరాశి సనత్‌కుమార్ పటేల్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. సోమవారం కామరెడ్డిపల్లి క్లస్టర్ కార్యాలయంలో ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో హాజరై అభ్యర్థికి తమ మద్దతు తెలిపారు. నామినేషన్ దాఖలు అనంతరం సనత్‌కుమార్ పటేల్ గ్రామ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. "ఊరి అభివృద్ధే నా ఏకైక లక్ష్యం. నేను ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉండి, వారి సమస్యలు విని, పరిష్కరించే నిజమైన నాయకత్వాన్ని మీ ముందు పెడుతున్నాను." సనత్‌కుమార్ పటేల్ తమ ప్రణాళికను వివరిస్తూ, "మన అలియాబాద్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు మీ అందరి సహాయ సహకారాలతో సమష్టిగా ముందుకు వెళ్దాం" అని అన్నారు. గ్రామ ప్రజలు పెద్ద మనసుతో అభ్యర్థికి మద్దతు తెలుపుతూ, అభినందనలు తెలిపి, విజయానికి ఆశీస్సులు అందించారు.

# కాంగ్రెస్ లో భారీ చేరికలు



**వరంగల్ వాయిస్, పరకాల :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలోనూ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం సంగెం మండలం బాలు నాయక్ తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారిలో బీఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ తిరుపతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బానోతు శ్రీను, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బానోతు బాలు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వీరితో పాటు బానోతు వీరు, బానోతు రాజు, బుజేందర్, వెంకటేష్, గోపి, బద్రు, మోహన్ సహా 30 మంది కార్యకర్తలు చేరారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

సోమవారం, డిసెంబర్ 01, 2025

# ఎయిడ్స్ రహిత సమాజమే మన లక్ష్యం

ప్రతి సంవత్సరం డిసెంబర్ 1ను ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంగా పాటిస్తారు. ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం – సమాజంలో ఎయిడ్స్ (AIDS) గురించి అవగాహన పెంచడం, ఈ వ్యాధి బాధితులకు అండగా నిలబడడం, కొత్తగా వ్యాధి సంక్రమణలు తగ్గించడం. ఎయిడ్స్ అనే వ్యాధి హెచ్ఐవీ అనే వైరస్ వల్ల వస్తుంది. ఈ వైరస్ మనిషిలో రోగనిరోధక శక్తిని క్రమంగా నాశనం చేస్తుంది. ప్రధానంగా మూడు మార్గాల ద్వారా హెచ్ఐవి ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉంది. కలుషితమైన రక్తం లేదా సిరంజిలను పంచుకోవడం ద్వారా, రక్షణ లేకుండా లైంగిక సంబంధాలు పెట్టుకోవడం ద్వారా, హెచ్ఐవి ఉన్న తల్లి నుంచి గర్భధారణ సమయంలో, ప్రసవ సమయంలో లేదా పాలిచ్చే సమయంలో బిడ్డకు సంక్రమించే అవకాశం ఉంది. ఎయిడ్స్ బాధితులతో మనం సాధారణంగా మెలిగినంత మాత్రాన వ్యాధి సోకదని గుర్తుంచుకోవాలి, సాధారణ స్పర్శ లేదా కౌగిలింతలు, వారికి చెందిన ఆహారం లేదా నీటిని పంచుకోవడం, దగ్గడం, తుమ్మడం లేదా ఒకే మరుగుదొడ్డిని ఉపయోగించడం వలన ఈ వ్యాధి సోకదు. ఈ భయాలు నిరాధారమైనవి, మనం బాధితులను చిన్నచూపు చూడకుండా సాధారణంగా చూడాలి. నేటి అధునాతన వైద్య విజ్ఞానంతో, హెచ్ఐవి ఉన్నవారు కూడా సరైన చికిత్స తీసుకుంటే, ఆరోగ్యంగా, సృజనాత్మకమైన జీవనం గడపగలరు. దీనికి పాటించాల్సిన ముఖ్య నియమాలు ఎవరికైనా అనుమానం ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలి. వైద్యులు సూచించిన యాంటీ–రెట్రోవైరల్ థెరపీ (ART) ఔషధాలను ఎటువంటి నిబంధన తప్పకుండా క్రమం తప్పకుండా తీసుకోవడం ఎంతో ముఖ్యం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కూడా వైద్య శాఖ, స్వచ్ఛంద సంస్థలు ప్రతి సంవత్సరం ఈ అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించడం అభినందనీయం. ఎయిడ్స్ బాధితులను చిన్నచూపు చూడకుండా, వారిని ప్రోత్సహిస్తూ, వారికి ప్రేమ, గౌరవం, ఆదరణ ఇవ్వడం మనందరి సామాజిక బాధ్యత. వారిని వెలివేయడం లేదా వివక్ష చూపడం అనేది మానవీయత కాదు, అది వారి మానసిక ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీస్తుంది. ఈ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా, ఆరోగ్యకరమైన ప్రవర్తనను అలవాటు చేసుకుని, రక్షణ విషయంలో జాగ్రత్తలు పాటిస్తేనే మనం "ఎయిడ్స్ రహిత సమాజం" నిర్మించగలం. వ్యాధి గురించి, నివారణ మార్గాల గురించి పూర్తిగా తెలుసుకోవడం, ఎటువంటి భయం లేకుండా ఎప్పటికప్పుడు పరీక్ష చేయించుకోవడం. పాజిటివ్ అని తేలితే వెంటనే చికిత్స ప్రారంభించి, క్రమం తప్పకుండా ఔషధాలు తీసుకోవడం. ఈ మూడు దశలు మనలను సురక్షిత భవిష్యత్తు వైపు నడిపిస్తాయి. ఐక్యంగా కృషి చేసి, ఎయిడ్స్‌ను ఓడిద్దాం.

వ్యాసకర్త
నిమ్మల శ్రీనివాస్
99497 09866



# హెచ్ఐవీపై అవగాహన అవసరం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హెచ్ఐవీ గురించి ప్రజల్లో నిరంతరంగా అవగాహన కలిగిస్తూ, అపోహలు తొలగించడం, చైతన్యవంతులను చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని హనుమకొండ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి డాక్టర్ కె.పట్టాభిరామారావు ఉద్బోధించారు. సోమవారం, ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, నర్సింగ్ విద్యార్థులచే నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన డీఎంహెచ్‌వో డాక్టర్ ఏ.అప్పయ్యతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ భద్రకాళి ఆర్చి నుండి ఎన్నారై ఆడిటోరియం వరకు సాగింది. అనంతరం కాకతీయ మెడికల్ కాలేజ్ ఎన్నారై ఆడిటోరియంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పట్టాభిరామారావు మాట్లాడుతూ 1988 నుండి హెచ్ఐవి గురించి మాట్లాడటానికి భయపడే దశలో, నివారణే లక్ష్యంగా "నిశ్శబ్దాన్ని చేదిద్దాం" అనే నినాదంతో ఒక యుద్ధంలా అందరూ శ్రమించడం జరిగిందని గుర్తు చేశారు. ఆ కృషి వల్లనే నేడు హెచ్ఐవి గురించి బహిరంగంగా చర్చించడం, చికిత్సకు ముందుకు రావడం, హెచ్ఐవీ పాజిటివ్ వ్యక్తుల పట్ల సమాజంలో స్టిగ్మా (కళంకం) తగ్గడం జరిగిందని అభినందించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ ఏ.అప్పయ్య మాట్లాడుతూ అవగాహన కల్పిస్తూనే, వ్యాధిని



తొందరగా గుర్తించి, చికిత్సను కొనసాగించడం, పాజిటివ్ ఉన్నవారి పట్ల ప్రేమ చూపించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా, హెచ్ఐవి నియంత్రణ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన విద్యార్థులను సన్మానించారు. సమావేశంలో ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి, కేఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ చంద్ర, జీఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, టీబీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి, అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ టి. మదన్ మోహన్ రావు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ సి.హెచ్.సుధాకర్ తదితర అధికారులు, పాజిటివ్ నెట్‌వర్క్, వివిధ నర్సింగ్, పారామెడికల్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి పథకాల అమలులో లోపాలు

◆ ఎంపీ కడియం కావ్య ఆందోళన

**వరంగల్ వాయిస్, న్యూఢిల్లీ :** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, సోమవారం లోక్‌సభలో వరంగల్ జిల్లాలో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం అమలు తీరుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, కీలక ప్రశ్నలు సంధించారు. శిక్షణా కేంద్రాల పనితీరు, రిజర్వేషన్లు, పరిశ్రమల అనుసంధానం, మరియు ఉద్యోగావకాశాల ఫలితాలపై ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని సమగ్ర వివరాలు కోరారు. ఎంపీ డా.కడియం కావ్య, పీఎంకేవీవై పథకం అమలులో ఉన్న లోపాలను ఎత్తిచూపారు. పీఎంకేవీవై ప్రారంభం నుంచి వరంగల్‌లో ఎనిమిది శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయగా, ప్రస్తుతం



అమలులో ఉన్న పీఎంకేవీవై–4.0లో ఒక్క కేంద్రం కూడా పనిచేయకపోవడం పట్ల ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. యువతకు తక్షణ శిక్షణ కోర్సులు అందుబాటులో లేకపోవడం వల్ల వారి ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటున్నాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై ఎంపీ కడియం కావ్య విమర్శలు గుప్పించారు. అయితే, డాక్టర్ కడియం కావ్య వరంగల్ జిల్లా యువత సామర్థ్యానికి తగినట్లుగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, "జిల్లాలో యువతకు నైపుణ్యాలే భవిష్యత్తు" అని స్పష్టం చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు తాను పోరాడుతానని ఆమె వెల్లడించారు.

# ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ




**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** ఆత్మకూరులోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాల (ఎంజేపీ), పెద్దాపూర్ బాలికల విద్యాలయంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ రూపొందించిన రెడ్ రిబ్బన్ చిహ్నాలను ధరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ అనిత ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సోకడానికి ముఖ్య కారణం హెచ్ఐవీ వైరస్ అని, ఈ వైరస్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినులకు వివరించారు. ఎయిడ్స్ వ్యాధి ప్రధానంగా కలుషితమైన ఇంజక్షన్లు, రక్త మార్పిడి ద్వారా, తల్లి నుంచి బిడ్డకు, అసురక్షిత శారీరక సంబంధాల వంటి చర్యల ద్వారా సంక్రమిస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ అనిత విద్యార్థులకు ముఖ్యమైన సామాజిక సందేశాన్నిచ్చారు. "ఎయిడ్స్ సోకిన వ్యక్తులను చిన్నచూపు చూడకూడదు. వారిని కూడా గౌరవించాలి, వారిని అందరితో కలుపుకోవాలి." ఎయిడ్స్ వ్యాధి సంక్రమించకుండా ప్రతి ఒక్కరూ తగిన నివారణ చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసి ఎయిడ్స్ నివారణ, బాధితుల ఆదరణపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం, పాఠశాలలోని ఎన్‌సీసీ విద్యార్థులు ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానికంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.

# తొర్రూర్ కాంగ్రెస్‌కు భారీ షాక్

## బీఆర్ఎస్‌లో చేరిన కీలక నేతలు

**వరంగల్ వాయిస్, తొర్రూర్ :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. నాంచారి మదూర్ గ్రామం, గుడిబండ తండాకు చెందిన పలువురు సీనియర్ నాయకులు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం ఈ చేరికల కార్యక్రమం జరిగింది. నాంచారి మదూర్ గ్రామం నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మూల ఉపకర్ రెడ్డితో పాటు ఇమ్మడి రాము, ఇమ్మడి రమేష్, మూల రాజు సహా సుమారు 40 మంది బీఆర్ఎస్‌లో చేరారు. గుడిబండ తండా నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బానోతు రమేష్, వంకుడోత్ దేవతో పాటు మరో 20 మంది స్వచ్ఛందంగా గులాబీ కండువా కప్పుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఆయన కొత్తగా పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తరువాత, బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు నాంచారి మాదూర్ గ్రామ శాఖ ఏకగ్రీవంగా ఎంపిక చేసిన సర్పంచ్ అభ్యర్థి మంద మల్లేష్ నామినేషన్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండలాధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మదూర్ గ్రామ ఇంచార్జ్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కుంభం సుకన్య, మాజీ సర్పంచ్ గుతుక యాదలక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు గుంటుక కుమార్, సుధాకర్ సంపత్, శ్రీను వీరితో పాటు మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులు అప్రమత్తంగా ఉండాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** 'దిత్వా' తుఫాను ప్రభావం తెలంగాణపై ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో, పరకాల, నడికూడ మండలాల రైతులు అప్రమత్తంగా ఉండాలని మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి సూచించారు. సోమవారం ఆయన మాదారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు తుఫాను హెచ్చరికల గురించి వివరిస్తూ, ధాన్యం నిల్వ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. తుఫాను కారణంగా తడిసే ప్రమాదం ఉన్న ధాన్యాన్ని కాపాడేందుకు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రంలో సిద్ధంగా ఉంచిన ధాన్యాన్ని వర్షం నుంచి రక్షించుకునేందుకు వీలుగా, తాడిపత్రిలు (టార్పాలిన్లను) ఆయన రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ ఏ.ఈ.ఓ. శైలజ, రైతులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తా



**వరంగల్ వాయిస్, పరకాల :** గ్రామ పెద్దలు, మిత్రులు, శ్రేయోభిలాషుల ఆశీర్వాదాలు, మద్దతుతో నాగారం గ్రామ సర్పంచ్ పదవికి ఈ రోజు రవళి –క్రాంతి కుమార్ మాచబోయిన తమ నామినేషన్‌ను అధికారికంగా దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొని, తమ మద్దతు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ సర్పంచ్ అభ్యర్థి రవళి – క్రాంతి కుమార్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ రాష్ట్ర నేత డాక్టర్ కాళీ ప్రసాద్, మేకల రాజవీరు, పరకాల మండల బీజేపీ అధ్యక్షులు రాజు కుమార్, జయంతలాల్, పూర్ణచారి, యర్రం రామన్న, దిండిగాల రవి, నర్సయ్య (జీఎస్), నాగారం బీజేపీ కార్యకర్తలందరూ ఆమెకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. తనకు లభించిన ఆశీర్వాదాలు, మద్దతు, నమ్మకం మరింత బాధ్యతను గుర్తుచేస్తున్నాయని క్రాంతి కుమార్ మాచబోయిన తెలిపారు. "మన గ్రామ అభివృద్ధి కోసం, పారదర్శక పాలన, ప్రతి కుటుంబం భవిష్యత్తుకు అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

# తప్పుడు 'గాండ్ల' కుల ధ్రువీకరణ పత్రాలు రద్దు చేయాలి

## ◆ బీసీ సంఘాల అల్టిమేటం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** కాళేశ్వరం గ్రామంలో కొందరు రెడ్డి కులస్థులు తప్పుడు 'గాండ్ల' (బీసీ) కుల ధ్రువీకరణ పత్రాలు పొంది స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని బీసీ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ తప్పుడు సర్టిఫికెట్లను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య, జిల్లా గాండ్ల సంఘం నాయకులు వెన్నంపల్లి మహేష్, కాళేశ్వరం గ్రామ అధ్యక్షుడు అడపా సమ్మయ్య తదితరులు సోమవారం ఈ మేరకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. కాటారం సబ్ డివిజన్‌లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు 'గాండ్ల' కులం పేరు మీద దొంగ బీసీ సర్టిఫికెట్లు పొంది, బీసీల రిజర్వేషన్లను దోచుకుంటున్నారని నాయకులు ఆరోపించారు. తహశీల్దార్ నివేదిక జిల్లా కలెక్టర్‌కు పంపినప్పటికీ, ఆ సర్టిఫికెట్లను రద్దు చేయడంలో ఆలస్యం జరగడంపై, రాజకీయ నాయకుల ఒత్తిడి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ డిక్లరేషన్ ఇచ్చినప్పటికీ, ఉన్న 23% రిజర్వేషన్లను కూడా 17%కు తగ్గించిందని విమర్శించారు. ఈ తక్కువ రిజర్వేషన్లను కూడా రెడ్డి కులస్థులు తప్పుడు సర్టిఫికెట్లతో లాక్కుంటున్నారని మండిపడ్డారు. నాయకులు రాష్ట్ర మంత్రులు, సీనియర్ నాయకుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత గౌరవ మంత్రి, బీసీల పక్షపాతిగా చెప్పుకునే శ్రీధర్ బాబు బీసీలకు జరుగుతున్న ఈ అన్యాయంపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఈ దొంగ సర్టిఫికెట్స్‌ను వెంటనే రద్దు చేసి, బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు బీసీలను అణగదొక్కుతున్నా, బహుజన వాదం గురించి మాట్లాడే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మౌనంగా ఉండటం ఏమిటని ప్రశ్నించారు. బీసీలపై నిజమైన ప్రేమ ఉంటే, ఆ నాయకుడిని వెంటనే బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని హెచ్చరించారు. తక్షణమే న్యాయం చేయకపోతే, తెలంగాణ రాష్ట్రంలోని బీసీలను ఏకం చేసి, కాటారం సబ్ డివిజన్‌ను పెద్ద ఎత్తున ధర్నా చేసి దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ సమస్యపై మంత్రి పొన్నం ప్రభాకర్, సీనియర్ నాయకులు వీహెచ్.హనుమంతరావు, ఆర్.కృష్ణయ్య, తీన్మార్ మల్లన్న, దళిత సంఘాల నాయకులు మంద కృష్ణ మాదిగ సహా వివిధ కుల సంఘాల నాయకులను కలిసి ఉమ్మడి పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎస్.కె.జానీ, గౌరవ సలహాదారు మెంగాని అశోక్, ఉప ప్రధాన కార్యదర్శి దూది శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మాచర్ల కిరణ్ కుమార్, గోర దేవయ్య, కంకణాల బాపు, కోశాధికారి బొల్లం సురేష్, కార్యవర్గ సభ్యులు సల్పల శంకరయ్య, మొగిలి, ,శనిగరం శంకరయ్య,జక్కం మొగిలి,పసునూటి శ్రీనివాస్,గోర శ్రీకాంత్, బొల్లం కిషన్,తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి



**వరంగల్ వాయిస్, మల్హర్/భూపాలపల్లి :** దివ్యాంగులకు తగిన అవకాశాలు కల్పిస్తే, వారు ఏమాత్రం వెనుకాడకుండా అన్ని రంగాలలోనూ రాణిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ స్టేడియంలో జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం, వివిధ విభాగాలలో దివ్యాంగులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ దివ్యాంగులలో ఉన్న ప్రతిభ, నైపుణ్యాలకు వేదిక కల్పించడం అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ పథకాలు అమలు చేస్తోందని, వాటిని వారు సద్వినియోగం చేసుకుని జీవితంలో మరింత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి, జిల్లా క్రీడా శాఖ అధికారి రఘు పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ క్యాడెట్ల అవగాహన ర్యాలీ




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న పాటించే అంతర్జాతీయ ఎయిడ్స్ నియంత్రణ దినోత్సవంను పురస్కరించుకొని, స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఎన్‌సీసీ ఆర్మీ 10వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీహెచ్.రావు ఈ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. భద్రకాళి టెంపుల్ (భద్రకాళి ఆలయం)వద్ద మొదలైన ర్యాలీ, కాకతీయ మెడికల్ కళాశాల (కేఎంసీ), ములుగు రోడ్డు వరకు కొనసాగింది. ఎన్‌సీసీ క్యాడెట్స్ భారీ ర్యాలీగా భద్రకాళి టెంపుల్ నుండి కేఎంసీ వరకు, అనంతరం తిరిగి కళాశాల వరకు ప్రదర్శన నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీహెచ్.రావు మాట్లాడుతూ, ఎయిడ్స్ నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కెప్టెన్ డాక్టర్ ఎం.సదానందం, ఎన్‌సీసీ క్యాడెట్స్ సీనియర్లు భాగ్యలక్ష్మి, శివాని, హాస్య బేగం, సుస్మిత, రశ్మిత, మనిషా, హరి లోకేష్, రజిత, మహెక్, అజయ్, అభినయ్, సింధు, మన శ్రీ, రాహుల్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ బిల్లులు ఆమోదించాలి

## ■ తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సోమవారం ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తక్షణమే బీసీల బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఈ కీలక అంశంపై కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమి సభ్యులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, పోరాడి బిల్లులను సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. డిసెంబర్ 19 వరకు కొనసాగే ఈ సమావేశాలలో కొత్తగా 14 బిల్లులను ప్రవేశపెడతామని కేంద్రం ప్రకటించినప్పటికీ, అందులో బీసీల రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులు లేకపోవడం అత్యంత దుర్మార్గం అని వెంకట్రాములు మండిపడ్డారు. ఆయన కేంద్రానికి, ప్రతిపక్షాలకు పలు డిమాండ్లను స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆమోదించి పంపిన బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో మరియు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో పెట్టి ఆమోదించే విధంగా కాంగ్రెస్, ఇండియా కూటమి ఎంపీలు పోరాడాలి. దేశవ్యాప్తంగా జరుగుతున్న బీసీల ఉద్యమాలను దృష్టిలో పెట్టుకొని, చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును ఈ సమావేశాల్లోనే ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టి ఆమోదించాలి. బీసీల డిమాండ్లపై ప్రతిపక్షాలు పోరాడకుంటే, వారు బీసీల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోతారని ఆయన హెచ్చరించారు. అలాగే, బీసీల పోరాటాలు ఉధృతమైతే అందుకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వెంకట్రాములు ఈ సమావేశాల ద్వారా సాధించాల్సిన ఇతర డిమాండ్లను కూడా ప్రస్తావించారు. బీసీ రిజర్వేషన్లతో పాటు మహిళా రిజర్వేషన్లలో బీసీ కోటా, బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం అంతిమంగా రాజ్యాధికారం కోసం బీసీలందరూ సమైక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు.

# డాక్టర్ అనితా రెడ్డికి అరుదైన గౌరవం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రముఖ సామాజిక సేవకురాలు, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డికి అరుదైన గౌరవం లభించింది. ఆమె విశిష్ట సేవలను గుర్తించిన ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్, ఆమెకు 'ఇంటర్నేషనల్ మనం బుక్స్ ఆఫ్ రికార్డ్స్ – 2025' సర్టిఫికేట్‌ను అందజేసింది. కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలుగా, అలాగే వరల్డ్ వైడ్ కన్జూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్గా కూడా పనిచేస్తున్న డాక్టర్ అనితా రెడ్డి, గత మూడు దశాబ్దాలుగా అందిస్తున్న సేవలు అనన్యసామాన్యమైనవి. డాక్టర్ అనితా రెడ్డి సేవలను గుర్తించి 'ఇంటర్నేషనల్ మనం బుక్స్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం కల్పించినట్లు మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి తెలియజేశారు.గత 30 సంవత్సరాలుగా అనాథ పిల్లలకు, మానసిక, శారీరక దివ్యాంగులకు అమ్మ ప్రేమను అందిస్తూ, వారిని సొంత ఖర్చులతో చదివిస్తూ, కావలసిన బాగోగులు చూస్తున్నందున ఆమెకు ఈ అరుదైన గౌరవం లభించింది. డాక్టర్ అనితా రెడ్డి సేవలు ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నాయని డాక్టర్ చక్రవర్తి కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ, ఈ గుర్తింపు తన సామాజిక సేవకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని, భవిష్యత్తులో కూడా నిస్వార్థంగా సేవ చేస్తానని తెలిపారు.

# అంబేద్కర్ వర్ధంతిని జయప్రదం చేయండి



**వరంగల్ వాయిస్, చిట్యాల :** అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా చిట్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య పిలుపునిచ్చారు. సోమవారం చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ అధ్యక్షతన జరిగిన సంఘ సభ్యుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పుల్ల మల్లయ్య మాట్లాడుతూ ఈ నెల 6న జరుగనున్న 69వ వర్ధంతి కార్యక్రమాన్ని చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించాలన్నారు.అ కుల, మతాలకు, వివిధ రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు, అంబేద్కర్ వాదులు, మేధావులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు, మండల నాయకులు గురుకుంట్ల కిరణ్, శ్రీలపాక ప్రణీత్, గడ్డం సదానందం, కట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం బీసీ జేఏసీ అధ్యక్షుడిగా అడపా సమ్మయ్య



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం బీసీ కుల జేఏసీ అధ్యక్షుడిగా అడపా సమ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కాళేశ్వరంలోని ప్రధాన కూడలిలో ఈ ఎన్నికల ప్రక్రియ జరిగింది. జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య, సముద్రాల తిరుపతి, మరియు జిల్లా గాండ్ల సంఘం నాయకులు వెన్నంపల్లి మహేష్ ఆధ్వర్యంలో ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాళేశ్వరం బీసీ జేఏసీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. కొత్తగా అధ్యక్షుడిగా అడపా సమ్మయ్య (ఏకగ్రీవంగా ఎన్నిక), గౌరవ అధ్యక్షుడిగా ఎస్.కె. జానీ, గౌరవ సలహాదారులుగా మెంగాని అశోక్, ప ప్రధాన కార్యదర్శిగా దూది శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మాచర్ల కిరణ్ కుమార్, గోర దేవయ్య, కంకణాల బాపు, కోశాధికారిగా బొల్లం సురేష్, ప్రచార కార్యదర్శిగా కీర్తి శంకర్, సోషల్ మీడియా బాధ్యులుగా నాగుల సంతోష్, కార్యవర్గ సభ్యులుగా సల్పల శంకరయ్య, మొగిలి, నిట్టూరి సంతోష్, శనిగరం శంకరయ్య, జక్కం మొగిలి, పసునూటి శ్రీనివాస్ తదితరులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

# ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం



**వరంగల్ వాయిస్, మామునూరు :** వరంగల్ జిల్లా మామునూరులోని నాలుగో బెటాలియన్లో ఏఆర్ఎస్ఐగా సుదీర్ఘకాలం విధులు నిర్వర్తించిన ఎండీ.సర్వర్ పదవీ విరమణ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి పదవీ విరమణ పొందుతున్న ఏఆర్ఎస్ఐ ఎండీ సర్వర్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఎండీ.సర్వర్ ఏకంగా 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు పోలీసు శాఖలో నిబద్ధతతో విధులు నిర్వర్తించారని, ఈ సుదీర్ఘ సర్వీస్‌లో ఎలాంటి రిమార్క్స్ (మచ్చలు) లేకుండా పదవీ విరమణ పొందడం అభినందనీయమని కమాండెంట్ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఎండీ.సర్వర్ తన కుటుంబంతో కలిసి సంతోషంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని కమాండెంట్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా, ఆయనకు రావాల్సిన సీపీఎస్ నగదు మొత్తాన్ని చెక్కు రూపంలో అందించడం జరిగింది. అసిస్టెంట్ కమాండెంట్స్ కృష్ణప్రసాద్, వీరన్న, రిజర్వు ఇన్‌స్పెక్టర్స్ విజయ్, కార్తీక్, రవి, సర్వర్, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్ తదితర అధికారులు, బెటాలియన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఎండీ.సర్వర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ధాన్యాన్ని దళారులకు అమ్మవద్దు



**వరంగల్ వాయిస్, చిట్యాల :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ సోమవారం చిట్యాల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం ఆయన కొనుగోలు కేంద్రం పనితీరును పరిశీలించి, అధికారులకు, రైతులకు పలు సూచనలు చేశారు. రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా చూడాలని అధికారులను ఆదేశించిన అశోక్ కుమార్, రైతులకు కింది సూచనలు చేశారు. రైతులు తమ ధాన్యం యొక్క తేమశాతం 17 లోపు ఉండేలా ప్రత్యేకంగా చూసుకోవాలి. ధాన్యాన్ని ఆరబోసుకోవడానికి కేంద్రంలో ఏర్పాటు చేసిన బాయిలర్‌ను తప్పకుండా ఉపయోగించుకోవాలని సూచించారు. బాయిలర్ పనితీరును పరిశీలించి, రైతులు దానిని సక్రమంగా వినియోగించుకునేలా అధికారులు మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, మార్కెటింగ్ అధికారులు, తహసీల్దార్ ఇమామ్ బాబా, ఐకేపీ సీసీ రమణాదేవి, అగ్రికల్చర్ ఏఈఓ సోనీ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఏవీవీ విద్యార్థి ప్రణీత్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక ఏవీవీ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి తేజావత్ ప్రణీత్ క్రీడా రంగంలో అద్భుత ప్రతిభ కనబరిచాడు. అతను ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ అరుదైన విజయానికి గాను, ప్రణీత్‌ను పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం ఘనంగా అభినందించింది. ప్రణీత్ మరింత కృషి చేసి జాతీయ స్థాయిలో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు. ప్రణీత్‌ను ప్రత్యేకంగా అభినందించిన వారిలో పాఠశాల యాజమాన్య శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇ.సత్యనారాయణ, ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ డా.భుజేందర్ రెడ్డి, విద్యా సలహాదారులు వాసుదేవులు, జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) డా.బరుపాటి గోపి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కొడిమ్యాల శ్రీనివాస రావు, పీఈటీలు రాజశేఖర్, శ్రీకాంత్, రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందం సంధ్యారాణి, నవీన్, భాగ్యలక్ష్మి, వీరేశలింగం, భాస్కర్, మహేందర్ నాథ్, నర్సింహా రెడ్డి, శైలజ, అనూష తదితరులు ప్రణీత్‌ను అభినందించారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## ◆ కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశం



**వరంగల్ వాయిస్, మల్హర్/భూపాలపల్లి :** ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సివిల్ సప్లై, ట్రాన్స్‌పోర్ట్, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, కో–ఆపరేటివ్, మార్కెటింగ్ శాఖల అధికారులతో ఆయన ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్ష సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు అందుబాటులో ఉండకపోవడం, ట్యాబ్ ఎంట్రీలు ఆలస్యం కావడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో లేని నిర్వాహకులను సస్పెండ్ చేస్తామని, అలాగే సంబంధిత శాఖల అధికారులపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు కొనుగోళ్ల విషయంలో ఇబ్బందులు కలిగిస్తే, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులకు సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి, చెల్లింపులు అందించేందుకు కింది ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద సెంటర్ ఇంచార్జీలు కచ్చితంగా అందుబాటులో ఉండాలి. ధాన్యాన్ని ప్రతి రోజు తేమ శాతం పరీక్షించి, రిజిస్టర్లలో నమోదు చేయాలి. ఏ రోజుకు ఆ రోజే కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేయాలి. 24 గంటలలోపు ట్యాబ్ ఎంట్రీ పూర్తి కావాలి. ధాన్యం కొనుగోలుపై అన్ని శాఖల నుండి ప్రతి రోజు నివేదిక అందించాలని తెలిపారు. రైతులు కూడా తమ ధాన్యాన్ని ఐరిస్ (IRIS) ద్వారా ట్యాబ్ ఎంట్రీ చేయించుకోవాలని సూచించారు. మండలాలలో మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించేందుకు పంపిస్తానని తెలిపారు. అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డీఎం రాములు, ఆర్డీఓ సంధాని, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సహకార అధికారి వాలియా నాయక్, డీఆర్‌డీఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి విజ్ఞాన భారతి స్కూల్ లో గీతా జయంతి వేడుకలు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మున్సిపాలిటీ 14వ డివిజన్‌లోని మణికంఠ కాలనీలో గల శ్రీ సాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో గీతా జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుడి బోధనలను పాండవులు తూచా తప్పకుండా పాటించడం వలనే, చెడుపై మంచి సాధించిన విజయాన్ని లోకం చూసింది. శ్రీకృష్ణుడు అర్జునుడికి రథసారథిగా మారి, మహాభారత యుద్ధంలో గొప్ప విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాడని గుర్తు చేశారు. ధర్మం ఎటువైపు ఉంటే అటే విజయం లభిస్తుందని, ఏ పనినైనా దృఢ సంకల్పంతో, పట్టుదలతో చేస్తే విజయం వరిస్తుందని కృష్ణుడు పాండవులలో నమ్మకాన్ని కల్పించారని తెలిపారు. ఆయన భగవద్గీతలోని కీలకమైన శ్లోకాన్ని ఉటంకిస్తూ, ఈ సందేశం ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. "యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారతః, అభ్యుత్థాన మధర్మస్య తదాస్మానం సృజామ్యహం" అలాగే "సంభవామి యుగే యుగే" అంటూ శ్రీకృష్ణుడు చెప్పిన మాటలను ప్రజలంతా గుర్తుంచుకోవాలని, నీతి, నిజాయితీలతో, ధర్మబద్ధంగా జీవించాలని మహాభారతం ద్వారా మనకు తెలియజేశారని వివరించారు. భగవద్గీత ఆవిష్కరించబడిన ఈ పవిత్రమైన రోజున, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో గీతా జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని డాక్టర్ శశిధర్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా భగవద్గీతను పూజించి, విద్యార్థినీ విద్యార్థులకు దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. హింసను విడనాడి న్యాయబద్ధంగా ఉండాలని, అప్పుడే ప్రతి ఒక్క విద్యార్థి ప్రయోజకుడు అవుతాడని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్. స్వాతి, ఎం. రాధ, రిజ్వాన, ఫాతిమా, శ్రావణి, భార్గవి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్లు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రైవేట్ టీచర్లు ఆత్మవిశ్వాసంతో, ఆత్మగౌరవంతో ముందుకు వెళ్లాలని, వారి సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం పోరాటం చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు షేక్ షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. నగరంలోని రామ్ నగర్‌లోని వేదాంతు లర్నింగ్ సెంటర్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్ల కష్టంతో, చిత్తశుద్ధి, అనుభవం, అంకితభావంతోనే పాఠశాలలు అభివృద్ధిలోకి వస్తున్నాయని, కానీ ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎన్ని సంవత్సరాలు వృత్తిలో ఉన్నా వారు ఆర్థికంగా వెనుకబడే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 56% విద్యారంగం ప్రైవేట్ రంగంలో నడుస్తున్నప్పటికీ, ప్రైవేట్ టీచర్‌కు కనీసం గుర్తింపు కార్డు, ఈపీఎఫ్, ఈఎస్ఐ, పూర్తి 12 నెలల వేతనం కూడా రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎండాకాలంలో మహిళా టీచర్లను క్యాంపెనింగ్ పేరుతో ఎండలో తిప్పుతూ ఇబ్బంది పెడుతున్న యాజమాన్యాల తీరును ఆయన ప్రశ్నించారు. యాజమాన్య కుటుంబ సభ్యులు అయితే అలాగే పంపిస్తారా అని నిలదీశారు. రానున్న రోజుల్లో ప్రైవేట్ టీచర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి, పరిష్కార మార్గం దిశగా TPTF పోరాటం ఉంటుందని తెలిపారు. టీపీటీఎఫ్ అంటే యాజమాన్యాలకు వ్యతిరేకం కాదని, కేవలం ప్రైవేట్ టీచర్ల గొంతుక అని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్మీయ సభకు విచ్చేసిన దాదాపు 150 మంది ఉపాధ్యాయులకు ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ



పురస్కారం పేరుతో ఘనంగా సన్మానం చేశారు. మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ, ప్రతి ప్రైవేట్ టీచర్‌కు ఒక సొంత ఇల్లు ఉండాలనే కల నెరవేరే దిశగా తమ ప్రోత్సాహం, సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి సునీల్ కుమార్ మాట్లాడుతూ, ప్రైవేట్ టీచర్లు చైతన్యం, ఆత్మస్థైర్యం కలిగిన వారని, తలుచుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు. పురస్కారాలు అందుకున్న అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లాటినం జూబ్లీ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ ఉత్తం చటర్జీ, చీఫ్ అడ్వైజర్ కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ అనిల్, సల్మాన్, సూర్యచంద్ర, స్రవంతి, మజర్, రామప్ప కళాశాల జోనల్ మేనేజర్ పూర్ణచందర్, వేదాంతు లర్నింగ్ సెంటర్ బ్రాంచ్ మేనేజర్ సోమేశ్వరరావు, కోచ్ కమల్, రాజు, రాధాకృష్ణ, శ్రవణ్, అలాగే పెద్దపల్లి, జనగామ, ములుగు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్, యాకూబ్ పాషా, చాంద్ పాషా, బండి తిరుపతి తో పాటు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# దర్శకుడు శాంతారామ్ బయోపిక్

## □ సంధ్య పాత్రలో ప్రముఖ నటి తమన్నా

నటి తమన్నా భాటియా వరుసగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విభిన్నమైన పాత్రలతో జోరు మీదున్నారు. ఇటీవల ఓదెలా 2లో శక్తివంతమైన పాత్రతో, అలాగే అజయ్ దేవగన్ నటించిన రైడ్ 2లో ఆకట్టుకునే రోల్‌తో ప్రేక్షకులను మెప్పించిన ఆమెకు ఇప్పుడు మరో బిగ్ ఆఫర్ వచ్చినట్టు చిత్ర పరిశ్రమలో టాక్ నడుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ..వీ. శాంతారాం జీవితకథ ఆధారంగా బయోపిక్ రూపొందించనుండగా, అందులో తమన్నా ఒక ముఖ్య పాత్రలో కనిపించ బోతున్నారు. అందులో ఆమె, శాంతారం భార్య అయిన ప్రముఖ నటి సంధ్య పాత్రను పోషించనున్నట్లు చెప్పుకుంటున్నారు. హిందీ, మరాఠీ సినిమాల్లో సాంధ్య ఓ ప్రముఖ నటి. వీ. శాంతారాం దర్శకత్వంలో ఆమె నటించిన అనేక చిత్రాలు అప్పట్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయి. అందువల్ల సాంధ్య పాత్ర ఈ బయోపిక్‌లో అత్యంత ప్రాధాన్యమైనదిగా భావిస్తున్నారు. ఈ బయోపిక్‌కు 'చిత్రపతి వీ. శాంతారాం' అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ చతుర్వేది వీ. శాంతారాం పాత్రలో నటించనున్నాడు. ఆయన కెరీర్‌లో ఇది భిన్నమైన, ప్రతిష్టాత్మక పాత్ర అవుతుందని పరిశ్రమ అంచనా వేస్తోంది. ఈ చిత్రాన్ని 'నటసామ్రాట్' సినిమాతో ప్రశంసలు అందుకున్న దర్శకుడు అభిజిత్ దేశ్‌పాండే తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలు, పాత్రల లోతును చూపడంలో ఆయనకు ఉన్న నైపుణ్యం దృష్ట్యా ఈ సినిమా కూడా ప్రత్యేకంగా నిలవొచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. కథ విన్న వెంటనే తమన్నా ఈ పాత్రపై ఆసక్తి చూపి అంగీకరించినట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా పాత్రలు ఎంపికకి కొత్త ప్రాధాన్యం ఇస్తున్న ఆమెకి, ఈ పాత్ర మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని సమాచారం. వీ. శాంతారాం సినీరంగానికి చేసిన సేవలు, ఆయన వినూత్న ప్రయోగాలు, వ్యక్తిగత జీవితం ఇలా ఎన్నో అంశాలను ఈ బయోపిక్‌లో చూపించనున్నారు. ఈ చిత్రం బాలీవుడ్‌లో మరో ప్రతిష్టాత్మక బయోపిక్‌గా నిలుస్తుందని, అలాగే తమన్నా నటనకు కొత్త మైలురాయి అవుతుందని అభిమానులు, ఫిల్మ్ సర్కిల్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

# నెగిటివ్ షేడ్‌లో కాజోల్

అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి ట్రెండ్ సెట్టింగ్ చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'స్పిరిట్'పై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది. వివేక్ ఒబెరాయ్ ప్రధాన ప్రతినాయకుడిగా కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో కీలకమైన నెగటివ్ షేడ్స్ ఉన్న ఓ ముఖ్యమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ కాజోల్‌ను సంప్రదించినట్టు సమాచారం. మొదట ఈ పాత్రను బాలీవుడ్ స్టార్ కరీనా కపూర్ ఖాన్ చేయాల్సి ఉన్నా, కొన్ని కారణాల వల్ల ఆమె 'స్పిరిట్' నుంచి తప్పుకున్నారని టాక్. దాంతో ప్రత్యామ్నాయంగా కాజోల్‌ను తీసుకోవాలని చిత్రబృందం భావించినట్టు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ధనుష్‌తో నటించిన 'వి ఐ పి 2' లో విలన్ పాత్రలో కనిపించి ఆకట్టుకుంది. ఇప్పుడు 'స్పిరిట్' ద్వారా ఆమెకు టాలీవుడ్‌కి రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. త్వరలోనే దీనిపై క్లారిటీ రానుంది. ఇక 'స్పిరిట్' షూటింగ్ ఇప్పటికే హైదరాబాద్‌లో ప్రారంభమైంది. కీలక సన్నివేశాల్లో ప్రభాస్ పాల్గొన్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది.



# రూమర్స్‌ను నిజం చేసిన జంట

## రాజ్ నిడుమోరుతో సమంత ఏడడుగులు

టాలీవుడ్ స్టార్ నటి సమంత గత కొన్ని రోజులుగా నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. అందుకు కారణం రెండో పెళ్లే. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రాజ్ నిడుమోరుతో సమంత డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొంత కాలంగా తెగ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. త్వరలో వీరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు ఆ రూమర్సే నిజమయ్యాయి. సామ్`రాజ్ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. కోయంబత్తూర్‌లోని ఇషా యోగా సెంటర్లో గల లింగ భైరవి ఆలయంలో వీరి వివాహం జరిగింది. దక్షిణాది సంప్రదాయం ప్రకారం వీరు పెళ్లి చేసుకున్నారు. ఎరుపు రంగు కంచిపట్టు చీరలో సమంత ఎంతో అందంగా రెడీ అయ్యారు. ఉదయం నిశ్చితార్థం, ఆ వెంటనే పెళ్లి కూడా జరిగిపోయింది. ఈ వేడుకకు దగ్గరి బంధువులు, స్నేహితులు హాజరయ్యారు. ఈ శుభవార్తను సమంత ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ మేరకు పెళ్లి ఫొటోలను కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇవి చూసిన నెటిజన్లు, అభిమానులు సామ్`రాజ్ జంటకు శుభకాంక్షలు చెబుతున్నారు.





# బలగం వేణు ఎల్లమ్మ

## త్వరలోనే హీరో పేరు వెల్లడిస్తామన్న దిల్ రాజ్

'ఎల్లమ్మ' సినిమా అనౌన్స్ చేసిన రోజు నుంచి ఈ చిత్రాన్ని వరుస ఇబ్బందులు వెంటాడుతున్నాయి. దర్శకుడు వేణు యూడుగంటి రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్ పట్ల భారీ అంచనాలు ఉండగా, రెండేళ్లుగా హీరో ఎవరు అనే విషయంలో మాత్రం గందరగోళం కొనసాగుతోంది. మొదట ఈ సినిమాలో నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్నాడని ప్రకటించిన మేకర్స్, ఫస్ట్‌లుక్ కూడా విడుదల చేశారు. అయితే అనుకోని కారణాల వల్ల నాని ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారు. తర్వాత ఈ చిత్రంలో నటించేందుకు శర్వానంద్ ఎంట్రీ ఇచ్చారు. కొంతకాలం తర్వాత ఆయనే తప్పుకున్నారు. అనంతరం నితిన్ హీరోగా ఫిక్స్ అయిపోయారని, షూటింగ్ కూడా త్వరలో ప్రారంభమవుతుందని నితిన్ స్వయంగా ప్రకటించారు. కానీ కొన్ని రోజులకే ఆయనను కూడా ఈ చిత్రం నుంచి తప్పించారని సమాచారం. ఇలా వరుసగా ముగ్గురు హీరోలు మారడంతో 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ భవిష్యత్తుపై ప్రశ్నలు మొదలయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో చివరకు ఈ చిత్రానికి సంబంధించి నిర్మాత దిల్ రాజు క్లారిటీ ఇచ్చారు. గోవాలో జరుగుతున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న దిల్ రాజు మీడియాతో మాట్లాడుతూ.. ఎల్లమ్మ సినిమాకు హీరో ఇప్పటికే ఫైనల్ అయ్యాడు. త్వరలో అధికారిక ప్రకటన విడుదల చేస్తాం. అలాగే హీరోయిన్ వివరాలు కూడా డిసెంబర్‌లో వెల్లడిస్తాం. మా బ్యానర్ నుంచి 2026లో ఆరు సినిమాలు రిలీజ్ అవుతాయి. వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తాం. ప్రస్తుతం 'రౌడీ జనార్ధన్' షూటింగ్ జరుగుతోంది' అని తెలిపారు. దీంతో 'ఎల్లమ్మ' సినిమాను ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు ఇది నిజంగా గుడ్ న్యూస్. ఇన్ని మార్పుల తర్వాత కూడా ప్రాజెక్ట్ నిలిచేలా ఉండటం మేకర్స్ నమ్మకాన్ని చూపిస్తోంది. ఇప్పుడు అందరి చూపు కొత్త హీరో, హీరోయిన్ ఎవరన్న దానిపైనే ఉంది.ఈ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళుతుంది అనే దానిపై కూడా త్వరలోనే క్లారిటీ రానుంది. కొద్ది రోజుల క్రితం బలగం అనే చిత్రంతో బిగ్గెస్ట్ హిట్ కొట్టిన వేణు ఇప్పుడు తన రెండో చిత్రంతో ఎలాంటి విజయం అందుకుంటాడో చూడాలి.



# సేనే రాం రాం..! ఏక్ థ్వాయి ఆశీర్వదించో..



- అభివృద్ధి కరన్ దేఖలూచు
- చాంప్లతండా సర్పంచ్ అభ్యర్థిగా డాక్టర్ దేవిక పోటీ



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** గత రెండు సంవత్సరాలుగా ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూసిన రాజకీయ నిరుద్యోగులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధపడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పంచాయతీ పోరులో విజయమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. ముఖ్యంగా పట్టణ, నగరాల మాదిరిగా తమ గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ కాలువలు, తాగు నీరు, మౌళిక సదుపాయాలు అందించి పచ్చని చెట్లతో అందంమైన గ్రామంగా మార్చాలన్న పట్టుదలతో యువత ముందుకు వస్తున్నారు. మునుపెన్నడూ లేని విధంగా ఉన్నత చదువులు అభ్యసించిన యువత రాజకీయాల వైపు అడుగులు వేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా యువతకు అవకాశాలు అందించేందుకు ప్రభుత్వాలు అడుగులు వేస్తున్నాయి. ఇందులో భాగంగా పీహెచ్ డీ పూర్తి చేసిన యువ నాయకురాలు సర్పంచ్ గా సేవలు చేసేందుకు సిద్ధపడుతున్నారు. నగరంలో ప్రజలు పొందుతున్న మౌలిక సదుపాయాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు తన సొంత గ్రామం చాంప్ల తండాలో కూడా తన గిరిజన ప్రజలకు అందించేందుకు సాహసిస్తూ ముందుకు వస్తున్నారు.. డాక్టర్ ధరావత్ దేవిక.



### 1,401 ఓటర్లు..

డోర్నకల్ మండలంలోని చాంప్లతండతో పాటు ధరావత్ తండా, మాన్యా తండాలు కలిపి 2018 ఆగస్టు 2న చాంప్ల తండా నూతన గ్రామపంచాయతీగా ఏర్పడింది. ఇందులో 723 మంది పురుషులు, 677 మంది మహిళలు, ఒకరు ట్రాన్స్ జెండర్ ఓటర్లుగా ఉన్నారు. మొత్తం 1,401 మంది ఓటర్లున్నారు. మూడో దశ ఎన్నికలల్లో భాగంగా ఈ నెల 17న సర్పంచ్ అభ్యర్థిత్వానికి ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో చాంప్లాతండాకు చెందిన ధరావత్ దేవిక తన భర్త ధరావత్ నరేష్ ప్రోత్సాహంతో సర్పంచ్ గా పోటీ చేసేందుకు ముందుకు వస్తున్నారు. ఉన్నత చదువు అభ్యసించిన తనకు గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే గ్రామ పంచాయతీని మరింత అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని దేవిక హామి ఇస్తున్నారు.

### విద్యాభ్యాసం.. ఆశయం..

డోర్నకల్ పట్టణంలోని నిర్మల హై స్కూల్ పదో తరగతి వరకు చదువుకున్న ఆమె కొత్తగూడెంలో ఇంటర్మీడియట్, వరంగల్ కిట్స్ కాలేజీలో బీటెక్ అభ్యసించారు. కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్ డీ చేశారు. వృత్తి రిత్యా వరంగల్ జిల్లా కేంద్రంలోని బ్రాండెడ్ విద్యాసంస్థ ఎస్ఆర్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా కొనసాగుతున్న దేవిక సర్పంచ్ గా సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. నగరంలో ప్రజలకు అందుతున్న విద్య, తాగు నీరు, మౌళిక సదుపాయాలు తమ గ్రామంలో అందించాలనే తలంపుతో తిరిగి తన తండాకు వస్తున్నామని దేవిక నరేష్ తెలుపుతున్నారు. గ్రామంలోని విద్యార్థులు, విద్యావంతులు, ఉద్యోగులు, వేరే ప్రాంతంలో స్థిర నివాసం చేసుకున్న గ్రామవాసులు తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.

### సొంత మేనిఫెస్టో..

పేద విద్యార్థులకు విద్యాభ్యాసం కల్పించడం, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలతో పాటు నూతన స్టార్ట్ అప్ కోసం లోన్ సదుపాయాలు అందించటం ద్వార సొంత వ్యాపారాలు చెసేందుకు ప్రొత్సహించటం, కుల వృత్తులు, కుటీర పరిశ్రమలు కోళ్ల ఫారాలు (పౌల్ట్రీ), గేదల పెంపకం (డైరీ ఫార్మ్) ఏర్పాటు, ప్రజలకు నూతన పెన్షన్లు అందించడం, వీధిలైట్లు, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించడమే కాకండా స్వచ్ఛభారత్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ నూతన డ్రైనేజీ వ్యవస్థకై మురికి కాలువ నిర్మాణం, పాత కాలువలను శుభ్రం చేయించడం, ఆటోలు, ట్రాక్టర్ల ద్వారా చెత్త చెదారాని తొలిగించటం చేస్తామంటున్నారు. ఇంతే కాకుండా సంక్రాంతి, దసర, శ్రీ రామ నవమి పండుగులు ఘనంగా నిర్వహించటం, మరణించిన వారి శవాన్ని భద్రపరిచేందుకు ఫ్రీజర్ అందించటం తమ సొంత మేనిఫెస్టో అనీ.. డాక్టర్ దేవిక ప్రకటిస్తున్నారు.



# అవగాహనతోనే హెచ్ఐవీ నియంత్రణ

## రెడ్ రిబ్బన్ క్లబ్ మాస్టర్ ట్రైనర్ కోడిమాల శ్రీనివాసరావు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. రెడ్ రిబ్బన్ క్లబ్ మాస్టర్ ట్రైనర కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 87 ఫీట్ల భారీ రెడ్ రిబ్బన్ తో నిర్వహించిన వినూత్న ర్యాలీ అందరినీ ఆకర్షించింది. ర్యాలీని విజయవంతం చేయడంతోపాటు గత 20 సంవత్సరాలుగా హెచ్ఐవీ, ఎయిడ్స్ నిర్మూలనపై ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినందుకు జిల్లా జడ్జి జీబీ నిర్మల గీతాంబా, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఇతర జిల్లా అధికారులు కోడిమాల శ్రీనివాసరావును అభినందించారు. అలాగే హెచ్ఐవీ, ఎయిడ్స్ పై జిల్లా స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజయం సాధించిన దేవి శ్రీ ప్రసాద్, సాయి హర్షిత్, సాకేత్, సాత్విక్ తదితరులను జిల్లా అధికారులు ప్రశంసా పత్రంతో అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్లు శివరాజ్, సిద్ధు, పూర్ణా చారి, విష్ణువర్ధన్, గణేష్, రాజనందిని, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# 39 ఎజెండా అంశాలు..

- రూ.135 కోట్ల అభివృద్ధి పనులు
- బల్దియా కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** 39 ఎజెండా అంశాలతోపాటు రూ.153 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు బల్దియా కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మేయర్ అధ్యక్షతన వరంగల్ మహా నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశాన్ని సోమవారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో పాటు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వరదలతో దెబ్బతిన్న ప్రతి డివిజన్ కు అత్యవసర పనుల నిమిత్తం రూ.5 లక్షలు కేటాయించారు. ప్రతి డివిజన్ కు ఐదు హైమాస్ట్ లైట్లు మంజూరు చేవారు. ఘన వ్యర్థాల నిర్వహణకు బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటుతోపాటు అమృత్ 2.0 లో భాగంగా వచ్చే 20 సంవత్సరాలకు సరిపడే అవసరాలకు అనుగుణంగా తాగు నీటి సరఫరా పనులు, నగర అభివృద్ధి పథకం కింద రూ.50 కోట్లతో బహుళార్ధకంగా ఉపయోగపడే పనులు, 100 టీపీడీ (టన్స్ ఫర్ డే) సామర్థ్యంతో బయో మిథునైజేషన్ ప్లాంట్ ఏర్పాటుకు కౌన్సిల్ అమోదముద్ర వేసింది.

### పోలీసులపై సారయ్య ఫైర్..

కౌన్సిల్ సమావేశంలో పాల్గొనేందుకు వస్తున్న ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను పోలీసులు అడ్డుకోవడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నక్సలైట్లు ఉన్నప్పుడు కూడా ఇంత భద్రత లేదన్నారు. మట్టేవాడ సీఐ కర్ణాకర్ రావుపై మండిపడ్డారు. ప్రజల సమస్యల పరిష్కారమే ఎజెండాగా నిర్వహిస్తున్న కౌన్సిల్ సమావేశానికి మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం అవసరమా అంటూ నిలదీశారు. మేమేమి ప్రతిపక్ష పార్టీ వాళ్లము కాదుకదా.. అధికార పార్టీ వాళ్లకే ఇంత నిర్భందమా.. మీ ప్రవర్తనతో సభను బైకాట్ చేస్తానంటూ హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం కావాలి: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం కావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ నిర్వాహకులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ గుత్తికొండ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎం దేవానంద్, సీసీ శ్రీనివాస్, దాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు , రైతులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com